# మాష్టారూ! నన్ను ప్యాసు చెయ్యరూ

—కొల్లూరు రమాదేవి

రాత్రి పదిఘంటలయినది. శ్రీమతితో పిల్లలతో ఎగ్జిబిషనుకు వెళ్ళి అక్కడ మెరిసిపోయే లైట్లలో అన్నిష్టాల్సు చూసి మారాంచేస్తున్న పిల్లలకు మిర్చి బజ్జీలు ఐస్‌క్రీమ్ కొనిపెట్టి, కాళ్ళు నొప్పులెడుతూంటే అక్కడక్కడ కూర్చుంటూ ఎప్పట్నుంచో కొనుక్కోవాలనుకున్న ట్రాన్సిస్టరూ ప్రెషరు కుక్కరూ కొని అలిసిపోయి టాక్సీలో ఇంటికివచ్చి భోజనంచేసి త్రివేణి వొక్కపొడి నములుతూ పేపర్లు దిద్దడానికి కూర్చున్నారు లెక్చెరరు విశ్వనాథం గారు.

పదయింది పడుకోండి. ఎగ్జిబిషనులో తిరిగి తిరిగి అలిసిపోయి వచ్చాం. రేపు దిద్దుకోవచ్చు పేపర్లో అని శ్యామల బద్ధకంగా పక్కమీద దొర్లాడుతూ పిలిచింది

నీకేం చెపుతావుశ్యామూ! ఇంకో వారం రోజుల్లోయిచ్చేయ్యాలి పేపర్లు, నీకు నిదరొస్తుంటే పండుకో" అని శ్రీమతివంక చూచేటప్పటికి అప్పటికే ఆవిడ నిద్దరలోకి జారుకుంది

ముందర గదిలోకి వెళ్ళి టేబుల్ లైటుఆన్‌చేసి పేపర్లకట్ట ముందేసుకొని కూర్చున్నారు విశ్వనాథంగారు.

'మాస్టారు' అనే పిలుపువినబడింది ఎక్కడా అని ప్రక్కలకూ చూశారు, ఏమీకనపడక పోగా "మాష్టారు" అని పిలుపు వినపడింది ఎక్కడాఅని ప్రక్కలకూ చూశారు ఏమీకనపడకపోగా మాష్టారూ అని మళ్ళీవినపడింది, ఎవరన్నా వచ్చారేమోనని తలుపుతీసి చూచి, ఎవరూ కనపడకపోవటంతో మళ్ళీవచ్చి కుర్చీలో కూర్చునారు.

నేనే మాస్టారూ మీరు దిద్దబోయే పేపరు రాశిన అమ్మాయిని నాకన్నీటి గాథ చెప్పుకొని మీ సహాయం కోరదామని వచ్చాను. అని ఒక అవ్యక్త కంఠ ధ్వని వినపడింది.

సరే చెప్పమ్మాఅనిమాష్టారు అడగ్గా ఆ అమ్మాయి అంది,

నాపేరు కమల. మాదిచాలా పెద్ద కుటుంబం. ఇద్దరన్నలయ్యలూ, ముగ్గురక్కయ్యలూ, తరువాత పుట్టిన కడగొట్టు బిడ్డను. నాన్నగారు సామాన్య గృహస్థుడు. అతికష్టంమీద, అన్నయ్యలకి అక్కయ్యలకి, పెళ్ళిళ్ళుచేసివిశ్రాంతి తీసుకుందాం అనుకున్న సమయంలో నాన్నగారు ప్రమాదానికి గురై మమ్మల్ని విడిపోయారు. అప్పటికినేను, ఎనిమిదో క్లాసు చదువుతున్నాను. దూర ప్రాంతాలలో ఆ పరాలుచేసుకుంటున్న అక్కయ్యలు, ఉద్యోగాలు చేసుకుంటున్న అన్నయ్యలు, పైకి అప్యాయత ఒలకపోసినా, మమ్మల్ని ఆదుకోడానికి ఎవరూ రాలేదు నాన్నగారి ఇన్సూరెన్సు' ప్రావిడెంటు ఫండు లో యిప్పటిదాకా వెళ్ళదిశాం నామీద అమ్మ చాలా ఆశలుపెంచుకుంది. నేను ప్యాసయాక ఉద్యోగం చెయ్యాలి. అమ్మని ఆదుకోవాలి అని అంటూ చెబుతున్న ఆ అమ్మాయి వాక్ప్రవాహాన్ని అడ్డుకుంటూ.

సరేనమ్మా! అన్ని ప్రశ్నలు బాగా వ్రాశావా అని అడిగారు.

'ఏదో వ్రాశానండీ' మూడు ప్రశ్నలు బాగా వ్రాశాను. ఒకటి చెడిపోతుంది ఒకటి ఓమాదిరిగా వచ్చింది అందుచే మీరుకాస్త దయచూపించి' ప్యాసు చేస్తే చాలు! నాకో జీవనాధారాన్ని చూపించినవారవుతారు. అని అంటుంటే బాగాచదువలేదా? అని అడిగారు

"ఖైమెక్కడుంది మేస్టారూ", రోగిష్టిఅమ్మను చూసుకుంటూ, ఇంటి పనులు చేసుకుంటూ, కాలేజీకి వెళ్ళడానికే గగనం అయ్యేది,అన్నిక్లాసులకు రెగ్యులర్‌గా వెళ్ళాను కాబట్టి ఈ మూడైనా వ్రాయగలిగాను అని అంటూన్న, ఒక విద్యార్థినిరూపం కనబడింది:

నీకథ నన్ను కదిలించేస్తోందమ్మా నిన్ను ప్యాసుచెయ్యటానికి ఏమాత్రం వీలున్నా ప్రయత్నిస్తాను అనిఅనగానే అమాటకే పొంగిపోయినహృదయంతో ఆ అవ్యక్తకంఠం నిష్క్రమించింది

ఆ పేపరు పక్కనబెట్టి ఇంకోపేపరు తియ్యగానే, సార్ గుడ్‌నైట్ అండీ అని ఒక పురుషకంఠం వినబడింది,

[తరువాయి 17వ పుట]

# మాష్టారూ నన్ను ప్యాసు చెయ్యరూ

[9వ పుట నుండి]

నీకేమిటోయ్! అని మాష్టారు అడిగారు.

మాకు చాలా ఆస్తి ఉంది. నాకు మెడిసన్ చదవాలనుంది మెడికల్ కాలేజీలో సీటు రాగానే, రెండు లక్షలు కట్నం ఇచ్చి తన కూతురునిచ్చి పెండ్లి చెయ్యడానికి మా మేనమామ సిద్ధంగా ఉన్నాడు అన్ని ప్రశ్నలూ బాగానే వ్రాశాను. కానీ, క్లాసు మార్కులు రావేమోనని భయంగా ఉంది. అవి వేసి మీరు పుణ్యం కట్టుకుంటే, మెడికల్ కాలేజీలో సీటు. రెండు లక్షలు, మావయ్య కూతురూ దక్కుతాయి ఈ మాత్రం హెల్పు చెయ్యండి అని అంటూ ఉంటే...

నీకు రెండు లక్షలు కావాలా లేక మావయ్య కూతురు కావాలా అని అంటూ- మావయ్య కూతురెట్టా ఉంటుందేమిటి అని ప్రశ్నించారు మేష్టారు

అంత పెద్ద అందగత్తె కాదనుకోండి అయినా రెండు లక్షలు ఎవరిస్తారు చెప్పండి అయినా! అయినా అందాన్ని కొరుక్కు తింటామా! ధనమూలమిదం జగత్ అన్నారు పెద్దలు. మీరే ఆస్థి ఉండగా ఇంకా మావయ్య ఇచ్చే కట్నం ఎందుకు అంటారేమో, అని అంటూ ఇంకా ఇలా అన్నాను. డబ్బం చేదా! మాష్టారూ ఇస్తుంటే ఎవరు మాత్రం ఒద్దంటారు. మాటవరసకు. మీకే ఓ లాటరీలో మూడు లక్షలు వచ్చాయనుకోండి మీరు ఒద్దంటారా? అందుచేత. నన్ను క్లాసులో ప్యాసు చేయించే భారం మీదే అని నమస్కరిస్తూ అరూపు అదృశ్యమయింది.

మరో పేపరు తీసుకోగా నేవగడుక్కోవని ప్రశ్నతో గొట్టాం పేటుతో, పొట్టి బుష్షర్టుతో చిలిపిగా నవ్వుతూ ఓ రూపం సాక్షాత్కరించింది

మేష్టారూ ఇప్పుడు నా పేపరు దిద్దుతున్నారు కదూ నేను అన్నీ బ్రహ్మాండంగా వ్రాసానండీ అని అంటూ ఉంటే ఒక్క నిమిషం ఆగి, ఇదేమిటోయ్ అన్నీ కాపీ చేసినట్లున్నాయి: అని మేష్టారు అడగ్గా, అరూపు నవ్వుతూ

చేసాను' మేష్టారూ అందులో సందేహంలేదు. అమ్మూడో వాడి దాంట్లోంచి కాపీకొట్టాను ఆ నాలుగో ప్రశ్నకి జవాబు, మీ పుస్తకంలోంచే ముక్కకి ముక్క దించేశాను మహా మహా, కర్లోటకులుగా ప్రసిద్ధిచెందిన యిన్విజిలేటర్లు నన్ను పట్టుకోలేక పోయారు, వాళ్ళ కళ్ళల్లో దుమ్ముకొట్టి అంతబాగా వ్రాశాను' అని ఆ అబ్బాయి తలా యిస్తూంటే కాపీ కొట్టడం తప్పుకాదుటోయ్ అని అమాయకంగా అడిగారు. మేష్టారు.

అదేమిటండీ కాపీ కొట్టడమనేది మాలాంటి విద్యార్థులకు అనాదిగా వస్తున్న కళ అది ఒక్కొక్కడు, కాపీ కొడ్తే విధానం చూస్తూంటే, మేష్టర్లే గుమ్మయి పోతారండి అదిగాకుండా మేష్టర్లు మాత్రం, అక్కడక్కడ కాపీ కొట్టడాన్ని ప్రోత్సహించడం లేదూ? మహా మహా గాంధిగారు చదువుకునే రోజుల్లోనే, ఓ సంఘటన జరిగిందని మన మంతా చదవలేదుటండి ఆయన 'కెటిల్' అనే మాటకు స్పెల్లింగ్ తప్పు వ్రాస్తే ప్రక్కవాడిదాంట్లో చూసి, సరిగ్గా రాయమని ఆయన (గాంధీగారి) మేష్టారు కాలితో గీకారనీ, అయితే ఆయన మాత్రం కాపీ కొట్టలేదని చదివానండీ అందువల్ల' కాపీకొట్టాను అని, నా అన్నిన్నీ కొట్టెయ్యకుండా నా ప్రావీణ్యతను మెచ్చుకొని, నాకు న్యాయంగా రావలసిన మార్కులు వేసి, నన్ను గట్టెక్కించండి అని నిర్లక్ష్యంగా ఓ నమస్కారం పారేసి, ఆ అబ్బాయి మాయమైపోతుంది.

ఇంకో పేపరు తీస్తుండగానే లావుగా నల్లగా, చింతనిప్పుల్లాంటి కళ్ళతో, గుబురు మీసాలతో, ఓ రూపం ఆయన ఎదుట నిలబడింది, "నీకేమిటోయ్" అన్నారు మాష్టారు

కథా లేదు కమామిషూ లేదు మాష్టారూ నేను రెండే ప్రశ్నలకు జవాబులు వ్రాశాను ఇంకో ప్రశ్నకు సగం అన్సరే వ్రాశాను అది కరెక్టో కాదో నాకు తెలియదు. ఆ పేపరు గూడ చాల కష్టంగా ఉంది ఆ పేపరు సెట్టరు. పిచ్చుకమీద బ్రహ్మాస్త్రంలాగ తన పాండిత్యమంతా, ఆ పేపరులోనే కురిపించాలా? అసలే పేపరు టఫ్‌గా ఉంది. అందులో ఆవాచర్లు ఒకటే తిరగడం, ఒకచోట కూర్చుని, ఎమెస్కో పుస్తకాలు చదువుకో కూడదూ ఆ రోజునే, యూనివర్సిటీనుండి, ఎవరో

(తరువాయి 2?వ పుటలో)

జాతి జాగృతికి
జీవన సాఫల్యానికి
ఉజ్జీవన
(మానవాభ్యుదయ పరమైన)
మాసపత్రిక
చదవండి, చదివించండి
సంవత్సరచందా : రు 10 లు
విడిపత్రిక ఒక రూపాయి
వివరములకు :
ఉజ్జీవన, 79 మెహిదీపట్నం
హైదరాబాదు-28

[17వ పుట నుండి]

వచ్చిచేస్తారనిఒక బెదిరగడం, ప్రతీవాడి దగ్గర్నుంచీ, గుప్పెట్లోంచి, చొక్కా జేబుల్లోంచి. వాచీస్ట్రిప్పుల్లోంచి లాగు జేబుల్లోంచిలాక్కుని మా ఆయుధాలన్నీ నిర్వీర్యంచేసేసారు ఏపాపాన పోతారోగాని, ముప్పాతిక మందికీ ముప్పయిమూడు మార్కులు వస్తాయోరావోకూడ అనుమానమే. నన్ను చూశారు కదరా మార్కులు వేసి! ప్యాసు చెయ్యకపోతారో ఏం చేస్తానో చూడండి అని భయపెడుతూ అదృశ్యమైంది.

వేరొక పేపరుతియ్యబోతే, సన్నగా పొడుగ్గా, చిలిపితనం చిందులాడే మొహంతో నమస్కారం పెట్టి, నాకథ కూడవినండి మాస్టారూ, అని ఓఅమ్మాయిచెప్పడం మొదలెట్టింది. చిన్నప్పటినుంచి నాకు చదువు సరిగ్గారాదనీ. నువ్వు స్కూలుఫైనలు దాటితే. ఒట్టు అనీ మా అత్తకొడుకు ఎగతాళి చేస్తుండేవాడు మాబావ చాల బావుంటారులెండి మొన్నవచ్చినపుడు, మొత్తానికి స్కూలు ఫైనలుదాటావే ఈ పి యు. సి. కానివ్వు నిన్ను పెండ్లిచేసుకుంటాను అని ఊరించాడు. నిజంచెప్పొద్దూ ఆ మాట విన్నప్పట్నుంచీ, మా బావని, ఎపుడు పెళ్ళిచేసుకుంటానా? అని ఉత్సాహపడుతున్నాను. పెద్దచదువులు చదివి, ఉద్యోగాలుచేసి ఊళ్ళేలాలని నాకేంలేదు స్కూలుఫైనలు గూడ అత్తెసరు మార్కులతోనే ప్యాసుఅయి నాను హాయిగా పెళ్ళిచేసుకుని, ఆదర్శగృహిణిగా, నాజీవితం వెళ్ళదీసుకోవాలని ఉంది. నన్ను ప్యాసుచేసి యీ పుణ్యంగట్టుకోండి మేస్టారూ ఉంటాను సెలవుఅని వినయంగా నమస్కారంచేసి వెళ్ళిపోయింది,

ఇంకా దిద్దుతూంటే, ఇంకా ఎటువంటికథలు వినవలసి వస్తుందోని, ఆలోచిస్తూ, పరధ్యాన్నంగా కుర్చీలో కూర్చున్నారు. మాస్టారు.

ఇంతలో ఆయన శ్రీమతి కళ్ళు నులుముకుంటూ వచ్చి అబ్బా ఏమిటండీ, అర్థరాత్రపుడు అంకమ్మశివాలు ఎవరితో మాట్లాడుతున్నారు, అని అంటున్న భార్యవైపు చూసి, ఈ పైన సంభాషలతోగూడిన కథలన్నీ ఆవిడకు చెప్పారు.

అదివిని, ఆవిడ పకపకానవ్వి కథలు బాగానే ఉన్నాయి. ప్రతి పేపరు వెనకాల ఏదో కథ ఉంటూనే ఉంటుంది. ఈ విధంగా, మీరు ఆలోచిస్తూంటే, అందర్నీప్యాసుచెయ్యాల్సి వస్తుంది. ఈ వెర్రివెర్రి ఆలోచనలు కట్టిపెట్టి, నిష్పక్షపాతంగా మీ వృత్తి ధర్మాన్ని నిర్వహించండి,

ఇంక, అక్కడనుంచి లేవండి కాఫీ యిస్తాను. అని కర్తవ్య బోధనచేసిన భార్యవంక, తృప్తిగా చూస్తూ తేలిక పడిన మనస్సుతో భార్యని "కార్యేషు మంత్రి" అని ఇందుకే అన్నారుకాబోలు అంటూ మొహం కడుక్కోడానికి బాత్ రూముకు నడిచారు మేస్టారు.

---

# NOTICE

**IN THE COURT OF IIIrd ADDITIONAL JUDGE CITY CIVIL COURT, HYDERABAD.**

**E. P. No 25 / 1972 in O. S. No. 85 of 1965**

Between:

State Bank of Hyderabad —Decree Holder

And

M/s Kylasa Veeraiah Chidambaraiah and others —Judgment Debtors

The five-eighth share of plot No. 272 with building No 10—2—223, situate at Marredpalli:Secunderabad will be sold by public auction on 17—8—1973 The upset price is fixed at Rs. 38,000/- The Nazir Addl, Chief Judge, City Civil Court Hyderabad at Secunderabad may be contacted for further details regarding terms and conditions of Sale.

(By order of the Court)

M L. Ramakrishna Rao,
Advocate for decree holder

---

# NOTICE

**IN THE COURT OF THE ADDL. CHIEF JUDGE CITY SMALL CAUSES COURT, HYDERABAD.**

**S. C. No. 717 of 1971**

Between.

M. Shankaraiah —Plaintiff-

and

A. M. Seshadri —Defendant.

To

Sri A.M. Seshadri,
s/o Mogulayya,
Kalasi, Track Section "B",
D E N's Office,
South Central Railway,
Secunderabad,

Please take notice that the abovenamed plaintiff has filed the suit against you for recovery of Rs. 525-18, and the same stands posted to 20—7—1972 for your appearance. In default of your appearance on that day the suit will be heard and decided exparte,

By Order,

Kotamraju Janardana Rao
Advocate,